తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
03 జూలై 2026
పేజీలు : 8

## ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

○ రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో జాప్యానికి తావు ఉండకూడదు

○ ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :**
ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు,రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు,వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు అధిక సమయం వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల ప్రకారం, ప్రతి రిజిస్ట్రేషన్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని



సూచించారు.ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





### ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా

## ఉత్పత్తి 94,849 మెట్రిక్ టన్నులు

### వివరాలు వెల్లడించిన ప్లాంట్ హెడ్ కె.జిందాల్..

గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) జూన్ మాసాంతానికి యూరియా ఉత్పత్తి..సరఫరా వివరాలను యూనిట్ హెడ్ ఎస్.కె.జిందాల్ గురువారం వెల్లడించారు.జూన్ నెలకు సంబంధించిన యూరియా ఉత్పత్తి సరఫరా వివరాలను కె.జిందాల్ ప్రకటించారు.ఆర్ఎఫ్సీఎల్ అనేది నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్),ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్), ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్సీఐఎల్) సంయుక్త భాగస్వామ్య సంస్థ.ఇందులో ఎన్ఎఫ్ఎల్ ,ఈఐఎల్ చెరో 26శాతం ఈక్విటీని కలిగి ఉండగా,ఎఫ్‌సీఐ 11శాతం ఈక్విటీ కేటాయించారని ఆయనపేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం కూడా 11శాతం ఈక్విటీ భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు.రామగుండం యూనిట్ 2021 మార్చి 22న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందని తెలిపారు.ప్రస్తుతం ఈ ప్లాంట్లో ఉత్పత్తి అవుతున్న వేపపూత (నీమ్ కోటెడ్) యూరియాను తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నామన్నారు.జూన్-2026లో ఆర్ఎఫ్సీఎల్ ప్లాంట్ మొత్తం 94,849 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగా, 97,094.70 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ రాష్ట్రాలకు సరఫరా చేశామని ఆయన పేర్కొన్నారు.ఇందులో తెలంగాణకు 48,675.33 మెట్రిక్ టన్నులు,ఆంధ్రప్రదేశ్‌కు 11,308.23 మెట్రిక్ టన్నులు,కర్ణాటకకు 28,338.66 మెట్రిక్ టన్నులు,తమిళనాడుకు 5,655.60 మెట్రిక్ టన్నులు,మహారాష్ట్రకు 3,116.88 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని తెలిపారు.ఈ సందర్భంగా జూన్-2026లో విజయవంతంగా ఉత్పత్తి, సరఫరా లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు.అలాగే సంస్థకు నిరంతరం సహకారం అందిస్తున్న కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా యంత్రాంగంలోని అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నెరవేరిన 75 ఏళ్ల కల

**పిట్లం జూలై 02 (జనంసాక్షి)**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలంలోని ధర్మారం గ్రామ ప్రజల 75 ఏళ్ల కల నెరవేరింది. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఈ గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చిందే లేదు ఇన్నేళ్లుగా తమ గ్రామానికి ఆర్టిసి బస్సు రాకపోతుందా ? అని ఆ ఊరి జనం చూసిన ఎదురు చూపులకు తెరపడింది. ఆ గ్రామ ప్రజలు




మండల కేంద్రానికి రావాలన్న, జిల్లా కేంద్రానికి వెళ్లాలన్న, ఆటోలు, ప్రైవేట్ వాహనాలు, సొంత వాహనాల మీదే వచ్చేవారు. విద్యార్థులు చిన్న కొడపుగల్ పాఠశాలకు వెళ్లేవారు వర్షాకాలం గొడుగులతో తడుచుకుంటూ వెళ్లేవారు, వేసవికాలం వచ్చిందంటే ఎండ వేడిమికి 'చెట్ల కొమ్మలే' వారికి రక్షణగా కాలినడకన వెళ్లేవారు. గతంలో అనేక సందర్భాలలో తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు వెయ్యండని అధికారులకు విజ్ఞప్తి కూడా చేశారు. ఎట్టకేలకు ధర్మారం గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దృష్టికి బస్సు సర్వీస్ విషయాన్ని స్థానిక సర్పంచ్ మేకల మారుతి, గ్రామస్తులు తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ ద్వారా ధర్మారం గ్రామ ప్రజలు పట్టణ ప్రాంతాలతో అనుసంధానం పెరుగుతుందని విద్యార్థులకు సకాలంలో బస్సులు లేక ఇబ్బంది పడుతున్న పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇది ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. ప్రభుత్వ రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రైవేట్ వాహనాలపై ఆధారపడకుండా ప్రజలు సురక్షిత ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామానికి ఆర్టీసీ సేవలు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీజీహెచ్ లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

○ ప్రతిరోజు ఎక్స్‌రే నివేదికను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలి..

○ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలి..

○ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..కోయ శ్రీహర్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**
గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్, అన్ని వార్డులు, ఇన్‌పేషెంట్ (ఐపీ) విభాగం, ప్రయోగశాలలు, ఎక్స్‌రే విభాగం, ఆసుపత్రి ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఎక్స్‌రే పరీక్షల నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు.ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌ను మాన్యువల్ ఆపరేషన్ విధానంలోకి మార్చేందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ) ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా ఆరు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన రెండు ఫ్యూమిగేటర్లు, రెండు కంప్యూటర్లు, రెండు



రిఫ్రిజిరేటర్లు, ప్రయోగశాలకు ఐదు యూపీఎస్‌లు, ఒక ప్రింటర్ కొనుగోలు చేసేలా టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్ఎంఓ కృపా బాయి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ సహకార వారోత్సవాల్లో రైతులకు అవగాహన

## గ్రామీణాభివృద్ధికి సహకార సంఘాలు, ఎఫ్‌పీఓలు కీలకం:జిల్లా సహకార అధికారి రామమోహన్

సదాశివనగర్, జూలై2 (జనంసాక్షి)
భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం సదాశివనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సదాశివనగర్ రైతు వేదికలో రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఈఖూలు), సహకార మార్కెటింగ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా సహకార అధికారి రామమోహన్ మాట్లాడుతూ.. రైతులు ఎఫ్‌పీఓలలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని తెలిపారు. ఒక ఎఫ్‌పీఓలో కనీసం 500 నుంచి 2,000 మంది రైతులు సభ్యులుగా చేరి వాటా మూలధనం సమకూర్చినట్లయితే, రైతులు సమకూర్చిన వాటా మొత్తానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని వివరించారు. ఈ నిధులను వినియోగించి రైతులకు ఉపయోగపడే వ్యాపారాలు చేపట్టి, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా సహకార సంఘాలు పనిచేయాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో సదాశివనగర్ సహకార సంఘం డైరెక్టర్లు జి. బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, పద్మాజీవాడి అధ్యక్షుడు గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్ సురేష్, మానిటరింగ్ ఆఫీసర్ కె. సురేష్, ఏఈఓ కవిత, సంఘ కార్యదర్శులు, విఘ్నేష్, లింగమూర్తి, గ్రామ రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను సాధించాలి: డీఈవో

పెద్ద కొడప్గల్ జూలై 02 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను గురువారం విద్యాశాఖ జిల్లా అధికారి మల్లికార్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొని నిత్యం పాఠశాలకు రావాలని, చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎఫ్ఎల్ఎన్‌లో మంచి సామర్థ్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్, సిఆర్పి గోపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కష్టకాలంలో అండగా నిలిచిన హరీష్‌రెడ్డి..



గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండం నియోజకవర్గం గోదావరిఖని మార్కండేయకాలనీ శ్రీబాలాజీనగర్‌కు చెందిన రెడ్డిమల్ల సాత్విక్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామగుండం నియోజకవర్గం వ్యాల్ల హరీష్‌రెడ్డి పరామర్శించారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి రెడ్డిమల్ల ఈశ్వర్, అనంతరం ఐదు నెలల వ్యవధిలోనే తమ్ముడు రీత్విక్ కూడా మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని,తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధే లక్ష్యం

- డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి..
గడువులోగా పూర్తి చేయాలి
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,జులై 2 (జనంసాక్షి):
పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో శరవేగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఆయన, ఇంజినీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.4 కోట్ల 20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతోనే ప్రస్తుతం పట్టణంలో పెద్ద ఎత్తున డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు వివరించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా వేములవాడను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీఓ అన్వేష్, నాయకులు సాయిని అంజయ్య, మూడపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా అధికారుల రిలే దీక్షలకు సంఘీభావం..

## టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి..

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి వ్యాప్తంగా అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటిస్తున్నామని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అన్నారు.ఆర్జీ-వన్ ఏరియా జియం ఆఫీస్ ఎదురుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా అధికారులకు రావలసిన పీఆర్‌పీ బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.వెంటనే వారికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పే అప్‌డ్రేషన్లో జరుగుతున్న జాప్యాన్ని కూడా నివారించి, వారికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని కోరారు.గత బిఆర్ఎస్ హయాంలో వారి పీఆర్‌పీలను క్రమం తప్పకుండా చెల్లించారని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఈ విధంగా అధికారులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించిందని, భవిష్యత్తులో అధికారులు చేసే కార్యక్రమాలను బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకత్వం వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ సంఘం నాయకులు పులి మోహన్,టీబీజీకేస్ నాయకులు చెల్పూరి సతీష్, వాసర్ల జోసెఫ్, మురళీకృష్ణ,టిఆర్ఎస్ నాయకులు జెవి రాజు, కాల్వ శ్రీనివాస్, కోదాటి ప్రవీణ్, బొల్లెన శ్రీదర్,మద్దికుంట శంకర్, నిమ్మరాజుల రవి, గణపురం కళ్యాణ్‌సాయి,మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు సకాలంలో మందులు పంపిణీ చేయాలి

## - వేములవాడ బస్తీ దవాఖాన, ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంజలీనా

వేములవాడ,జులై 2 (జనం సాక్షి)
వేములవాడ పట్టణంలోని బస్తీ దవాఖానాతో పాటు తిప్పాపూర్‌లోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ అంజలీనాల్ఫ్రెడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానాల్లోని వైద్య రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కేంద్రాలకు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా అసంక్రమిత వ్యాధులైన (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి రోగాలకు సంబంధించిన మందుల నిల్వలు, వాటి సరఫరా తీరుపై సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రోగులకు మందుల కొరత లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్లు నాగేంద్రబాబు, సంపత్ కుమార్, అనిత, వేణుగోపాల్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, కార్తీక్, మహేష్ ,రామనాథన్, మోహన్ వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## అంతంపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భిక్కనూరు జూలై 02 (జనం సాక్షి):**
భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ ఉపసర్పంచ్ గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.
చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సాయం అందేలా సహకరించిన ప్రజాప్రతినిధులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈకార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

**వ్యవసాయ శాఖ-పోలీసుల సంయుక్త టాస్క్ ఫోర్స్ తనిఖీలు**

**సదాశివనగర్, జూలై2 (జనంసాక్షి)**
రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందేలా సదాశివనగర్ మండలంలోని విత్తన, ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ?పోలీసుల సంయుక్త టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. ప్రజాపతి మాట్లాడుతూ.. రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని దుకాణదారులను ఆదేశించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల విక్రయాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణంలో స్టాక్ రిజిస్టర్, ధరల పట్టిక తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.నకిలీ విత్తనాలు విక్రయించినా, రైతులను మోసం చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎంఆర్పీ కంటే అధిక ధరకు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి కె. ప్రజాపతి, ఏఎస్ఐ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.




## జీజీహెచ్ ముందు కార్మికుల ధర్నా

**సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేత**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 02: జనం సాక్షి**
తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి అనుబంధం) ఆధ్వర్యంలో జీజీహెచ్ ముందు ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ రాములు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాల లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన టెండర్ కాల పరిమితి ముగిసి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ వేతనాలు పెరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సి ప్రకటించి కనీస వేతనాలు అమలు చేయాలని, నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచాలని, ప్రస్తుతం కార్మికులపై పని భారం పెరుగుతున్నందున కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 23 జాతీయ, పండుగ, అర్జీత సెలవులు ఇవ్వాలని డిమాండ్లతో ఈ నెల 9న కోటిలోని డీఎంఈ కార్యాలయం ముట్టడి ఉన్నదని అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె నిర్వహించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి భాగ్యలక్ష్మి, నాయకులు రాధా కుమార్, స్వరూప, భారతి, కవిత, వెంకటేష్, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**భిక్కనూరు జూలై 02 (జనం సాక్షి):**
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ)విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఒక్కో విద్యార్థికి రెండు జతల డ్రెస్సులు అందజేయగా,ఒక్కోజత ధర రూ.297 చొప్పున మొత్తం రూ.594 విలువైన యూనిఫాంలను పంపిణీ చేశారు,మొత్తం 481 మంది విద్యార్థినులకు యూనిఫాంలు అందజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్, ఉపసర్పంచ్ ప్రకాష్ గౌడ్, మండల సమైక్య అధ్యక్షులు రాజమణి,గ్రామ సంఘం అధ్యక్షురాలు రేణుక, ఏపీఎం సాయిలు,సీసీ స్వాతి,వీవోఏలు తదితరులు హాజరై విద్యార్థినులకు యూనిఫాంలను అందజేశారు.ఈసందర్భంగా విద్యార్థినులు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.





## జూలై 10న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 02, జనం సాక్షి:**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 10 తేదీన జరిగే కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు (ాఈఎ -ఎవెాఈ-ఖఊాజ -ఎఈఊా - ఖఊాజ -ఎఖఊజ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో సుభాష్ నగర్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, విద్యాశాఖ కి ఇప్పటివరకు మంత్రిని కేటాయించలేదని, 24 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదింపు చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య వ్యాపారాన్ని అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులు 9000 వేల కోట్లను విడుదల చేయాలని, అంతే భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలకు హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో సకాలంలో యూనిఫామ్స్ మరియు పుస్తకాలు ఇవ్వాలని, ప్రవేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు యూనిఫార్మ్ నోటుబుక్ ల విక్రయాల కేంద్రాలను మూసివేయాలని, నూతన విద్యా విధానం 2020 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ప్రొఫెసర్స్ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న జరిగే విద్యాసంస్థల బందుకు విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్, పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు డా. కర్ర గణేష్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ వినోద్, ఏ ఐ పి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్ , వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మనోజ్, శ్రీకర్, రాజు,కిషోర్,నీరజ్, శివ, ఆశుర్, సునీల్, సూర్యాపాల్,ఎ వన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ జోరు.. ప్రజలు బేజారు..!


- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్న బెల్ట్ షాపులు
- యువతను బానిస చేస్తున్న మద్యం
- మామూలు మత్తులో ఎక్సైజ్ అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై2 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారులు, గ్రామ కూడళ్లు, కిరాణా దుకాణాల సమీపంలో కూడా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో యువత మద్యానికి బానిసై కుటుంబాలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. అనేక కుటుంబాల్లో కలహాలు పెరగడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.బెల్ట్ షాపుల నిర్వహణపై ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమ విక్రయాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.
గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



**ప్రజల డిమాండ్లు:**
గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి.
అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్, పోలీసు శాఖలు సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించాలి.
యువతను మద్యానికి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.
అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు తక్షణం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నేల రాలిన బహుజన కెరటం దర్శనం గంగాధర్



**రుద్రంగి జూలై 2 (జనంసాక్షి)**

రుద్రంగి మండల కేంద్రంలో ఓ బహుజన కెరటం నేల రాలింది. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు దర్శనం గంగాధర్ అనారోగ్య సమస్యతో బుధవారం రాత్రి మృతి చెందాడు.ఆయన మరణ వార్త తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఇతర బహుజన ఉద్యమకారులు,వివిధ పార్టీల నాయకులు గంగాధర్ ఇంటికి చేరుకొని ఆయన అంతిమ యాత్రలో పాల్గొని పార్థివదేహం పై నీలి జెండా కప్పి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.సుమారు 25 సంవత్సరాలుగా బహుజన ఉద్యమాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో బలోపేతం చేసేందుకు అహర్నిశలు పాటుపడుతూ ఎన్నో అవమానాలను అనుభవించి బహుజన్ సమాజ్ పార్టీని ముందుకు తీసుకుపోవడంలో కీలక పాత్ర పోషించచాడని అన్నారు.ఆయన మరణం బహుజన వర్గాలకు తీరని లోటు అని తెలిపారు.అంతిమ యాత్రలో మాజీ బీఎస్పీ,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల భూమేష్, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నిషాని రాంచంద్రం, ఎనగందుల వెంకన్న,బట్టు రాంచంద్రం,జిల్లా నాయకులు చాకలి రమేష్, వరదవెల్లి స్వామి గౌడ్,దొబ్బల నరేష్,అబ్దుల్ నభి,బాబు,శివ శంకర్,కట్కూరి రమేష్,శంకర్,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్



**కరీంనగర్ బ్యూరో, జూలై 2 (జనంసాక్షి) :**

నేడు బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ అధ్యక్షతన కరీంనగర్ లో బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. కరీంనగర్ లోని కళాశాలల బంద్ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వేలాది మంది బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తి వేయాలని చూస్తే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుందని విద్యార్థుల జీవితాలు ఆగం చేయొద్దని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు 10,000 వేల కోట్ల రూపాయలు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడం, తదుపరి విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అప్పుడు ఇస్తాం.. ఇప్పుడు ఇస్తాం అని కాలయాపన చేస్తున్నారే తప్ప బకాయిలు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ... బీసీ సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్కి తరలించారని అరెస్ట్ లతో ఉద్యమం ఆగదని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కళాశాల బంద్ ద్వారా నిరసన తెలియజేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అనుబంధ నాయకులు రంగు సంపత్, దొగ్గలి శ్రీధర్, రాచమల్ల రాజు, మంతెన కిరణ్, దొంపటి మురళి, బ్రమ్మచారి, మాదాసు సంజీవ్, బియ్యాని తిరుపతి, బోయిని ప్రశాంత్, గాజె ప్రజ్యోత్, సంతోషిని, అజయ్, ఆదర్శ్, రాజా శేఖర్, సతీష్, శ్రీకాంత్, వెంకటస్వామి తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కూలీ పనికి వెళ్లిన మహిళ అదృశ్యం..

## పోలీసులకు కుమారుడి ఫిర్యాదు

కరీంనగర్ టౌన్, జూలై 2, ( జనం సాక్షి)

కూలీ పనికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన కరీంనగర్‌లో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన గంగాధర లక్ష్మి (55) జూలై 1న ఉదయం కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలోని లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వెళ్లేందుకు దిగారు. అనంతరం ఉదయం తన కుమారుడు గంగాధర సతీష్‌కు ఫోన్ చేసి నుస్తులాపూర్‌లో కూలీ పనికి వెళ్తున్నట్లు తెలిపారు.సాధారణంగా సాయంత్రం 6 గంటలలోపు ఇంటికి చేరుకునే లక్ష్మి, ఆ రోజు రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆమె సెల్‌ఫోన్‌కు పలుమార్లు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులు, పరిచయస్తుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు.దీంతో కుమారుడు గంగాధర సతీష్ కరీంనగర్ 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో తన తల్లి చామనచాయ రంగు, సన్నగా ఉండి, నలుపు రంగు జుట్టుతో చీర, జాకెట్ ధరించి ఇంటి నుంచి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 9866704977, 9515291214 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వేములకుర్తి ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య

**మెట్పల్లి, జూలై 01(జనంసాక్షి):**

:ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య తన అనుచరులు, పలువురు వార్డు సభ్యులతో కలిసి బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మెట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి సమక్షంలో వారు అధికారికంగా గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే సంజయ్ గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం, పార్టీ నాయకత్వంపై ఉన్న పూర్తి విశ్వాసంతోనే తాము కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నామని స్పష్టం చేశారు. వేములకుర్తి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన వేములకుర్తి ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య

**మెట్పల్లి, జూలై 01: (జనంసాక్షి):**

ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య తన అనుచరులు, పలువురు వార్డు సభ్యులతో కలిసి బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మెట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి సమక్షంలో వారు అధికారికంగా గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే సంజయ్ గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం, పార్టీ నాయకత్వంపై ఉన్న పూర్తి విశ్వాసంతోనే తాము కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నామని స్పష్టం చేశారు. వేములకుర్తి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నఎమ్మెల్యే సత్యం

**మల్యాల జూలై 30 (జనం సాక్షి)**

బల్వంతాపూర్ గ్రామంలో గురువారం జోగు అనిల్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రారంభోత్సవం చేసి వారికి నూతన వస్త్రాలను అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,సర్పంచులు తైదల కరుణ, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి,దారం ఆదిరెడ్డి, నాయకులు నక్క అనిల్,దొమ్మటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ ను,ఎస్సైని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్ ఆధ్వర్యంలో సన్మానం..




**చిగురుమామిడి జూలై 2(జనంసాక్షి):**

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కొండం కనకయ్యను,ఎస్సై జగదీశ్వర్ ను,ఎంపీడీఓ రామ్మోహన్ చారిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులతో పలు విషయాలపై చర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే కృషిలో, గ్రామాల అభివృద్ధిలో తమ యూత్ కాంగ్రెస్ నాయకుల సహకారం తప్పకుండా ఉంటుందని అధికారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి సోషల్ మీడియా మండల కోకన్వీనర్ జిల్లెల రమేష్,ఇందుర్తి గ్రామ యూత్ అధ్యక్షులు గంగిపల్లి సురేష్,మండల యూత్ నాయకులు బోయిని ప్రశాంత్,బోయిని సంపత్,పులి మణికంఠ,ముక్కెర పర్శరాములు మండల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే గురుకులాల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు

కరీంనగర్, జూలై 2(జనంసాక్షి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నియామకానికి జూలై 8న ఇంటర్వ్యూలు, డెమో నిర్వహించనున్నట్లు రీజినల్ కో-ఆర్డినేటర్ తెలిపారు. పిజిటి, టీజీటి ఇంగ్లీష్, బయో సైన్స్, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్‌తో పాటు జూనియర్ లెక్చరర్ పోస్టులైన జువాలజీ, కామర్స్, కెమిస్ట్రీ, సివిక్స్, బోటనీ, ఎకనామిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, బి. ఎస్సీ నర్సింగ్ సబ్జెక్టులకు అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని పేర్కొన్నారు.అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలతో పాటు అవసరమైన ధ్రువపత్రాల అసలు ప్రతులు, జిరాక్స్ కాపీలతో జూలై 8 ఉదయం 10 గంటలకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని రీజినల్ కో-ఆర్డినేటర్ కోరారు.అవసరమైతే దీన్ని పత్రికా శైలిలో మరింత విస్తృతంగా లేదా సంక్షిప్తంగా కూడా మార్చగలను.

## నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్ జూలై 02( జనం సాక్షి) ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికయిన గజ్జెల రాజు గారిని శాలువాతోని సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ కొండని రాజిరెడ్డి , డైరెక్టర్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబెర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గజ్జెల రాజు నియామకం..



ముస్తాబాద్ జూలై 02(జనం సాక్షి) ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుధవారం రోజున టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్, మండల గజ్జెల రాజును నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ ఏళ్ల బాల్ల రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అలాగే రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కార్యకర్తల కోసం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనకు మండల కాంగ్రెస్ నాయకులు సహకరించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అందర్నీ కలుపుకొని నడుస్తానని అన్నారు.

## రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జిల్లా కన్వీనర్ గా చేపూరి (డాక్టర్) సత్యనారాయణ



గంభీరావుపేట జూలై 02 (జనం సాక్షి); భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు బిజెపి రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జిల్లా కన్వీనర్ గా గంభీరావుపేట మండలానికి చెందిన చేపూరి(డాక్టర్) సత్యనారాయణ అధికారకంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గురువారం అధికారికంగా ప్రకటించారు, వారిని మర్యాదపూర్వకంగా నూతనంగా నియమితులైన వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పార్టీ బలోపేతానికి ధార్మిక కార్యక్రమాలకు సన్మానవయానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు, ఈ అవకాశాన్నిచ్చినందుకుగాను కేంద్ర సహాయం మంత్రి బండి సంజయ్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, ఎండోమెంట్ సెల్ (ధార్మిక) రాష్ట్ర అధ్యక్షులు అన్న వజ్జుల సూర్య ప్రకాష్ కి,జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపికి కృతజ్ఞతలు తెలుపుతూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అందర్నీ కలుపుకొని ముందుకు నడుస్తానని అన్నారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు అధికారుల హెచ్చరిక..

### బకాయిలు చెల్లించకపోతే కఠిన చర్యలు

కరీంనగర్ టౌన్, జూలై 2, ( జనం సాక్షి) కరీంనగర్ జిల్లాలో డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి ఉన్న 100 శాతం బియ్యాన్ని, అదనంగా 25 శాతం పెనాల్టీని చెల్లించాలని అధికారులు ఆదేశించారు. అలాగే రబీ 2022?23 సీజన్‌కు సంబంధించిన వేలం వేసిన వడ్ల రికవరీ అంశంపై గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశానికి టాస్క్‌ఫోర్స్ అధికారి ఓఎస్‌డీపీ ప్రభాకర్ రావు హాజరై, బకాయిలను వెంటనే చెల్లించాలని డిఫాల్ట్ మిల్లర్లకు స్పష్టం చేశారు. ఆదేశాలను పాటించని మిల్లర్లపై చట్టపరమైన చర్యలతో పాటు రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్), ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో ఇబ్బందులకు గురవుతున్న ఖాతాదారులు..



చిగురుమామిడి జూలై 2(జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ పరిస్థితి అధ్వానంగా ఉంది అని అఖిలభారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ16 గ్రామాల ప్రజలు యూనియన్ బ్యాంకు లో ఖాతాదారులుగా ఉన్నారు.ప్రతిరోజు వందల మంది వారి వారి అవసరాల కోసం బ్యాంకుకు వస్తారు, అలాంటప్పుడు ఆ బ్యాంకులో సరైన సిబ్బంది లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా మహిళలు వృద్ధులు కార్మికులు ఏడూ ఎనిమిది కిలోమీటర్ల దూరం నుండి వచ్చి 1000,2000 కోసం రోజంతా పడిగాపులు కాస్తున్నారు.రైతులకు కూడా బావుల కాడ వ్యవసాయ పనులకు ఎంతో అంతరాయం కలుగుతుందని, బాధపడుతున్నారు. దీనంతటికి కారణం బ్యాంకులో సరైన సిబ్బంది లేక మౌలిక వసతులు లేక ఖాతాదారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకులో ఉన్న ప్రజలకు కనీసం ఫ్యాను గాలి కూడా వసతి లేని బ్యాంకుగా మారిందని,అలాంటప్పుడు ఈ బ్యాంకులు ఉన్న ఏమి లాభము కనీసం సౌకర్యాలు లేని ఈ బ్యాంకు ఎందుకని అనేకమంది ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి జమ ఖర్చుల కౌంటర్లు రెండు ఉండాలి అవి లేవు ఖాతాదారులు పెరిగిన ఎంతో లాభదాయకంగా బ్యాంకు నడుస్తున్న సేవలను పెంచడంలో బ్యాంకు యజమాన్యం పట్టించుకోవడంలేదని ఈ సమస్య అనేక సంవత్సరాల నుండి కొనసాగుతుంది కాబట్టి సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు సత్వరమే సమస్యపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఖాతాదారుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో బ్యాంకు ముందు నిరాహార దీక్ష చేస్తామని సత్యనారాయణ హెచ్చరించారు.

## గంభీరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ నియామకం..



గంభీరావుపేట జూలై 02 (జనం సాక్షి); రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుధవారం రోజున టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుగా నిమ్మాల తిరుపతి గౌడ్ నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, కటకం మృత్యుంజయం ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అలాగే రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కార్యకర్తల కోసం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనకు మండల కాంగ్రెస్ నాయకులు సహకరించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అందర్నీ కలుపుకొని నడుస్తానని అన్నారు

## కేశవపట్నంలో పందుల బెడద.. రైతుల ఆందోళన



శంకరపట్నం జూలై2 జనం సాక్షి: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో స్వైరవిహారం చేస్తున్న పందుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన ఓ రైతు నారుమడిలో విత్తనాలు చల్లగా, రాత్రి సమయంలో పందులు చొరబడి మొత్తం నారుమడిని ధ్వంసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సాగు ప్రారంభ దశలోనే భారీ నష్టం వాటిల్లిందన్నారు.పందుల యజమానులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిని అదుపులో ఉంచడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పందులు తరచూ పంట పొలాల్లోకి ప్రవేశించి నారుమడులు, పంటలను నాశనం చేస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, పందుల సంచారాన్ని నియంత్రించేందుకు గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



కథలాపూర్ జూన్ 2( జనం సాక్షి) కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో గాలులు వియడం తో విద్యుత్ వైర్లు తెగిపోవడం తో.కోడిపెల్లి లింగారెడ్డి తండ్రి పేరు రాజా రెడ్డి అనే రైతు ది సుమారు 90000 విలువ గల పాడి గేదె మృతి చెందింది.

## నూతన ట్రాన్స్ఫర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ జూలై 02 (జనంసాక్షి) ముస్తాబాద్ మండలం వెంకయ్య కుంట శివర్ లో నూతన ట్రన్స్ఫర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఈ కార్యక్రమంలో,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు సర్వర్ పాషా, ఏ ఈ విష్ణు తేజ, ఏ ఈ ,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సిపిఎం

**కరీంనగర్ టౌన్, జూలై 2 ( జనం సాక్షి)**

ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్ఖానా గడ్డలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కొత్త భవనం, ఆధునిక ల్యాబ్‌లు, తరగతి గదులు, బెంచీలు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రహరీ గోడ లేక భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని, అధ్యాపకుల కొరతతో పాటు ఏఈటి కోర్సుకు అవసరమైన ఫ్యాకల్టీ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కళాశాలకు కొత్త భవనం, ఆధునిక ప్రయోగశాలలు, అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, ఫర్నిచర్, తగిన నిర్వహణ నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి. రాజేశం, నరేష్ పటేల్, జి. శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య, శివకుమార్, భోగేశ్వర్, సన్నీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెంటనే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించాలి: ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, జూలై 2 ( జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులతో పాటు ఎంఈవో పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు.మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా సంఘాల ద్వారానే నిర్వహించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్

**మంథని, ( జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని గురువారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్ తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ నీ అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని అన్నారు. ప్రతి వార్డు లలో తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయల సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల మరియు అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థి ప్రాథమిక పాఠశాలకు వితరణ..

**మల్లాపూర్, జులై 02 (జనం సాక్షి)**



మండలం లో సాతారం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి యాభైవేల రూపాయల వితరణ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా దాత అయినా అమీన్ సాహెబ్ షేక్ షేక్-చాంద్ బీ మాట్లాడుతూ వారి తల్లి గారైన బీర్పూర్ రసూలమ్మ తండ్రి సాహెబ్ హుస్సేన్ గుర్తుగా పాఠశాలలో మరమ్మత్తులకు,ఇతర బోధనాభ్యసన సామాగ్రి కోసం 50,000 రూపాయలు గ్రామ సర్పంచ్ నారాయణ గౌడ్ , ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్ కు అందజేశారు. కార్యక్రమం ఉపసర్పంచ్ జగన్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, క్యాషియర్ చిన్న రెడ్డి, గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, ఉన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యా యులు చంద్ర ప్రకాష్, జంబూక నర్సయ్య ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, శైలజ, కృష్ణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

**మంథని, (జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లా మంథని తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్) జారీ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంథనికి చెందిన మంథని చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, ఎనిమిది మంది కుటుంబ సభ్యుల పేర్లతో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసేందుకు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లగా, అధికారులు దరఖాస్తును స్వీకరించలేదని తెలిపారు. “ఎనిమిది మంది కాకుండా రేపు తొమ్మిదో వ్యక్తి పుడితే ఎలా?” అంటూ అసభ్యకరంగా మాట్లాడి, తమను అవమానిస్తూ దరఖాస్తును తిరస్కరించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తును స్వీకరించి, గ్రామస్థాయిలో విచారణ నిర్వహించి అర్హతలను పరిశీలించిన అనంతరం కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాల్సి ఉండగా, ఎలాంటి విచారణ లేకుండానే దరఖాస్తును తిరస్కరించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన అధికారులు, కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని చంద్రశేఖర్ ఆరోపించారు. తమ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే జారీ చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన ఆదేశాలను మంథని ఎమ్మార్వో అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించిన ఎమ్మార్వోపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబానికి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని చంద్రశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**రుద్రంగి జూలై 2 (జనం సాక్షి)**

రుద్రంగి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ల మధ్య గ్రామ దేవత పోచమ్మకు గురువారం ఘనంగా బోనాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడికి పిల్లలను పంపని తల్లిదండ్రులకు సంక్షేమ పథకాలు ఆపేయాలి

### తహసశీల్దార్, ఎంపీడీవో లకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ మెంగని సమత..

**ముత్తారం,జులై 02(జనంసాక్షి :**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే, పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపే తల్లిదండ్రులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేయాలని హరిపురం గ్రామ సర్పంచ్ మెంగని సమత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఉన్న కాని ఒకే ఒక్క విద్యార్థి మాత్రమే ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.70 వేలు ఖర్చు చేస్తున్నా, తల్లిదండ్రులు ప్రైవేటు మోజులో పడి ఫీజుల కోసం అప్పులు చేస్తున్నారు. ఇది కొనసాగితే బడి మూతపడుతుంది” అని సర్పంచ్ సమత పేర్కొన్నారు. అలాంటి తల్లిదండ్రులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు బంధు, ఆసరా పెన్షన్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు తీసుకుంటూ ప్రభుత్వ బడిని మాత్రం వద్దనడం సరికాదు. పిల్లలను ప్రభుత్వ స్కూల్‌లో చేర్పించిన తల్లిదండ్రులకు మాత్రమే ఈ పథకాలు వర్తింపజేయాలి. విద్యార్థి హాజరును ఆధార్‌తో లింక్ చేసి పర్యవేక్షించాలి” అని సూచించారు.



వినతిపత్రం స్వీకరించిన తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంపీడీవో సురేష్ మాట్లాడుతూ సర్పంచ్ ప్రతిపాదన మంచిదే. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అన్ని మార్గాలు ఆలోచించాలి.ఈ వినతిపత్రాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం” అని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా అన్నీ ఇస్తుంటే ఎందుకు ప్రైవేటుకు పంపాలి? పథకాలు ఆపేస్తే అందరూ ప్రభుత్వ బడికే వస్తారు. అప్పుడు టీచర్లు కూడా సరిగ్గా పాఠాలు చెబుతారు” అని గ్రామానికి చెందిన గ్రామస్తులు, యువకులు మద్దతు తెలిపాడు.అనంతరం సర్పంచ్ పాఠశాల బాధను అర్థం చేసుకున్నారు. పిల్లలు లేక మేం క్లాస్‌లో ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. ఈ నిర్ణయం అమలైతే బడి కళకళలాడుతుంది” అని ప్రధానోపాధ్యాయురాలు సమత సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెంగని తిరుపతి, గుర్రాల రామ్మూర్తి, రామంచ దేవేందర్,రామంచ ఓదెలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# 12వ వేతన (జెబిసిసిఐ-12) కమిటీని ఏర్పాటు చేయాలి

## సింగరేణికి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి..

## కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలి:బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఏరియా-ఎలోని ఏరియా వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం 12వ వేతన ఒప్పందం (జెపిసిసిఐ-12) కమిటీ ఏర్పాటు విషయంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. అనంతరం యాజమాన్యానికి తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 12వ వేతన కమిటీ ఏర్పాటులో జరుగుతున్న ఆలస్యం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని అన్నారు. కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు ఎలాంటి జాప్యం లేకుండా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపించి, వెంటనే (జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ట్రాన్స్‌కో, జెన్‌కోలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలు సింగరేణి సంస్థకు విద్యుత్, బొగ్గు సరఫరాలకు సంబంధించి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించాలంటే ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాల కొనుగోలు, గనుల్లో వినియోగిస్తున్న యంత్రాల మరమ్మతులు, భద్రతా పరికరాల సమీకరణ వంటి కీలక కార్యక్రమాలకు తగిన నిధులు అవసరమని చెప్పారు. నిధుల కొరత కారణంగా ఈ కార్యక్రమాలు మందగించడం సంస్థ భవిష్యత్తుకు మంచిది కాదని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్పొరేట్ మెడికల్ బోర్డు సమావేశాలను నిలిపివేయడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ, కార్పొరేట్ మెడికల్ బోర్డును వెంటనే యథావిధిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కొత్త ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రచారం చేస్తూ, సింగరేణి నిధులతో అనవసర సమావేశాలు నిర్వహించడం ద్వారా సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదని ఆయన విమర్శించారు.11వ వేజ్ బోర్డు ఒప్పందంలో దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు 19 శాతం ప్రాథమిక వేతన పెంపుతో పాటు మరో 1 శాతం కలిపి మొత్తం 20 శాతం కనీస వేతన పెంపు సాధించడంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాల సాధనే బీఎంఎస్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఏరియా ఉపాధ్యక్షుడు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి తుమ్మ గట్టయ్య, నాయకులు దిశెట్టి అంజయ్య, కొప్పుల సత్యనారాయణ, కటకం సురేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సర్ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి

**సైదాపూర్ జూలై 2 (జనం సాక్షి)**
మండలంలోని సోమరం గ్రామంలో సర్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి గురువారం రోజున గడపగడప తిరుగుతూ సర్ పారాలను వారికి అందజేస్తూ అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేరడంలో ఇటువంటి కార్యక్రమంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి హక్కు అర్హులైన ప్రతి ఒక్కరు సర్ ఫరాల తమ హక్కును యువతి యువకులు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు అనంతరం సోమరం గ్రామ పంచాయతీ పాలకవర్గం కొండాల్ రెడ్డి ని శాలువతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్ సర్పంచ్ కందుల అనిత అంజి, ఉప సర్పంచ్ వీరగోని సదానందం, వెన్నంపల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షులు సారబుడ్ల రాజిరెడ్డి వార్డ్ నంబర్లు పడాల తిరుపతి చిలివేరు రాములు కాంగ్రెస్ కార్యకర్తలు వీరగోని శంకర్ గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 అభివృద్ధి పనులను పరిశీలించిన స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్



**రాయికల్, జనంసాక్షి:**
రాయికల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అమృత్ 2.0 అభివృద్ధి పనులను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) బి. రాజగౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, చిల్డ్రన్స్ పార్కును సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. పార్కు అభివృద్ధి పనులు నిర్దేశిత వేగంతో కొనసాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పనులు ఆలస్యం చేసిన సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు బెడ్ షీట్స్, టవల్స్,అరటి పండ్లు పంపిణీ

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ నిర్వాహకులు డాక్టర్ జగదీశ్వర్..



**జమ్మికుంట, జూలై 2 (జనంసాక్షి):**
హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాయి మానసిక దివ్యాంగుల విద్యార్థుల పాఠశాలలో గల 35 మంది దివ్యాంగ విద్యార్థులకు బెడ్ షీట్స్, టవల్స్, అరటి పండ్లు ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ దివ్యాంగుల పాఠశాల ఫౌండర్ ఎస్. బుచ్చి రాములు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు బుచ్చి రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రిటైర్ అయి తల్లి పేరున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు, విద్యార్థులకు చేయూత ఇవ్వాలనే సంకల్పంతో సేవలను అందించడం అభినందనీయమని, గతంలో కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు బ్లాంకెట్స్, బియ్యము,సిమెంట్ బెంచీలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రిటైర్ అయి విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో తల్లి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమము చేయడము గర్వకారణం అని వారు చేస్తున్న సేవలకు వెలగట్టలేమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఇనుగాల ప్రసాద్,దివ్యాంగుల పాఠశాల ఉపాధ్యాయులు లత, మానస, శాంత, దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మైతాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ మండల పరిధిలోని మహితాపూర్ గ్రామ ములోని పాలడుగు స్వప్న అంజయ్య కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్. సంజయ్ కుమార్ పాల్గొని వారి ఇంటిలో సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాలు పూర్తి చేసి ఇందిరమ్మ గృహ ప్రవేశ ము ప్రారంభం చేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం వారికి చీరను బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహితాపూర్ గ్రామంలో ఇదివరకు 42 నలభై రెండు ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా 35 గృహాలు. నిర్మాణ పనులు ప్రారంభం చేసి అందులో నుండి 24 పూర్తి స్థాయిలో చివరి దశలో పనులు పూర్తి చేసి ప్రారంభ దశలో ఉన్నాయని ఇంకా పదకొండు గృహాలు వివిధ రకాల కారణాలు తో లబ్ధిదారులు వెనకబడిన వారంతా వెంటనే వారు పనులు మొదలు పెట్టుకొని వెంటనే పూర్తిచేయాలని వారందరినీ కోరారు. మహితాపూర్ గ్రామానికి ఇంకను రెండవ విడత కింద ఉన్న అర్హులు అయిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కోరుట్ల బస్టాండ్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహం వరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ మాజీ ఎంపి పి ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్ మండల నాయకులు గుర్రం మహేందర్ గౌడ్. గంప ఆనందం. పాలడుగు గంగారెడ్డి మెంబర్ గంగారెడ్డి పాలడుగు ఎల్లయ్య మాజీ ఉపసర్పంచ్ రాగుల హనుమండ హనుమంత రెడ్డి పాలడుగు మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మంథని గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత



**మంథని, ( జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన కొమురయ్య గోదావరి నదిలో స్నానం చేస్తూ గల్లంతైన ఘటన విషాదాంతమైంది. దాదాపు 20 గంటలపాటు సాగిన గాలింపు అనంతరం గజ ఈతగాళ్లు ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. వివరాల్లోకి వెళ్తే, బుధవారం కొమురయ్య గోదావరిలో స్నానం చేసేందుకు నీటిలోకి దిగగా, నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు తొలుత అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బెస్తపల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల బృందాన్ని అప్రమత్తం చేశారు. మంథని పోలీస్ స్టేషన్ ఎస్సై సమాచారంతో స్పందించిన బెస్తపల్లి సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ గంగపుత్ర ఆధ్వర్యంలోని గజ ఈతగాళ్ల బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గోదావరిలో తీవ్రంగా గాలింపు చేపట్టింది. దాదాపు 20 గంటలపాటు నిరంతర శ్రమ అనంతరం కొమురయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. ఈ గాలింపు కార్యక్రమంలో అరిపల్లి శ్రీనివాస్ , బోరె పోచమల్లయ్య , మెడి పోచయ్య, ఉట్నూరి లింగయ్య, మెడి నర్సయ్య , కునారపు వెంకటేష్ , తోకల రాజయ్య , మండి సతీష్, బోరె లక్ష్మణ్, ధర్మాజీ లింగయ్య, గుమ్ముల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న చేపల చెరువులను పునరుద్ధరించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం రామగుండం మండలంలోని మేడిపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపల పెంపకం కోసం ఏర్పాటు చేసిన ఏడు చేపల చెరువులు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. వాటిని పునరుద్ధరించి తిరిగి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. నిరుపయోగంగా ఉన్న చేపల చెరువులను పునర్జీవింపజేసి నిరుద్యోగ యువతకు చేపల పెంపకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. చేపల చెరువుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, స్థానిక యువతను చేపల పెంపకంలో భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి, ఆదాయ వనరులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేపల పెంపకానికి అవసరమైన సాంకేతిక సహకారం, శిక్షణ, ఇతర ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించి, చెరువులను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు, సింగరేణి జీఎం-1 మేనేజర్ లలిత్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**

రామగుండం నగరపాలక సంస్థ పరిధిఎన్టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బీఎల్‌వోలు (బిఎల్ఓలు), బీఎల్ఏలు (బిఎల్ఎలు), కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి పూర్తి సహకారం తీసుకోవాలని, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్గర్వాడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన

# అన్న అక్క మెంటార్షిప్ ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం

కరీంనగర్ టౌన్, జూలై 2, ( జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్న అక్క మెంటార్షిప్ ఏఐ, డిజిటల్ లెర్నింగ్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం కరీంనగర్‌లోని పీఎం శ్రీ ధన్గర్వాడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ నైపుణ్యాలు, కోడింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సార్ ప్రభుత్వ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఎస్సార్ ప్రభుత్వ కళాశాలకు చెందిన ఐదో సెమిస్టర్ విద్యార్థులు పాఠశాలల్లో ప్రత్యక్షంగా బోధిస్తూ విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అంశాల్లో మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ప్రమోద మాట్లాడుతూ, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ వంటి ఆధునిక అంశాలపై శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు, జి. రాజేందర్ మాట్లాడుతూ, ఎస్సార్ ప్రభుత్వ కళాశాలకు చెందిన 1,180 మంది ఐదో సెమిస్టర్ విద్యార్థులు కరీంనగర్ జిల్లాలోని 58 ప్రభుత్వ పాఠశాలల్లో జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు మొత్తం 30 గంటల పాటు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై బోధన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సిహెచ్ తరుణ్, శ్రీహిత, కుమారస్వామి, రవీందర్, హర్షిత పాఠశాల విద్యార్థులకు ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్‌పై తొలి తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, నోడల్ అధికారులు, అధ్యాపకులు, పాఠశాల సమన్వయకర్తలు రమాదేవి, ప్రవీణ్, కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోతి కౌర్, శ్రీలత, శ్రీధర్ రెడ్డి, ఐలయ్యతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు అవసరమైన డిజిటల్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.






## ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులచేత సీసీ కెమెరాల ఓపెనింగ్

**మేడిపల్లి,జూలై 2 (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లాలోని ఉమ్మడి మేడిపల్లి మండలానికి చెందిన దమ్మన్నపేట గ్రామంలో దాతలు గాజుల శేఖర్,తెడ్డు గంగాధర్,అల్లే రవీందర్, వన్నెల శ్రీనివాస్ ,పోడేటి దిలీప్, నిమ్మ రాజేందర్ ,దాసరి దేవయ్య పొడేటి కైలాస్, ద్వారా నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలకు సర్పంచ్ రాజామణి-లక్ష్మీపతి వినూత్నంగా మండల రిపోర్ట ర్ల చేత రిబ్బన్ కట్ చేసి గ్రామానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా దమ్మన్నపేట సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోనికి వచ్చు అన్ని రహదారులకు సీసీ కెమెరాలు బిగించడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల గ్రామానికి భద్రతా వలయంగా నిలుస్తాయని, జర్నలిస్టులు అంటే ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ సేవ చేసేవారని ఆ సేవకు గుర్తింపుగానే ఇలా వినూత్నంగా ఆలోచించి మండల రిపోర్టర్లచే రిబ్బన్ కట్ చేయించి సీసీ కెమెరాలను ఓపెన్ చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే దాతలు ముందుకొచ్చి ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ రాజమణి-లక్ష్మీపతి మండల రిపోర్టర్లచే సీసీ కెమెరాలు ఓపెనింగ్ లో పాలుపంచుకోవడం వల్ల తమ బాధ్యత పెంచినట్లు అయిందని, సమాజంలో జరిగే మంచిని, అన్యాయాల్ని పత్రికా, ప్రింట్ వార్తల రూపంలో రిపోర్టర్లు ప్రజల ముందుకు తీసుకురావడంలో ఎల్లప్పుడూ ముందుంటారని, ఈ అవకాశాన్ని కల్పించిన సర్పంచ్ రాజమణి -లక్ష్మీపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, వివిధ సంస్థలకు చెందిన మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# బ్రేక్యల్ ఫ్లెక్సస్ ఇంజురీ పై అవగాహన సదస్సు

## యశోద హైటెక్ సిటీ వైద్యులు డాక్టర్ పి.ప్రకాష్. బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్. (ప్లాస్టిక్ & రికాన్స్టక్టివ్ సర్జన్)




**కరీంనగర్ బ్యూరో, జులై 2 (జనంసాక్షి):**
బ్రేక్యల్ ఫ్లెక్సస్ ఇంజురీపై అవగాహన సదస్సు గురువారం రోజు కరీంనగర్ యశోద హాస్పిటల్ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్టక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా యశోద హైటెక్ సిటీ ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.ప్రకాష్ బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కరీంనగర్ యశోద హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అంటే చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం, ఈ బ్రేకఅల్ ప్లేసెస్ ఇంజురీ లో చైతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయని, అందులో ముఖ్యంగా రోడ్డు ట్రాఫిక్ యాక్సిడెంట్స్ వలన ఇంజురీ అవడం చాలా సాధారణం అన్నారు.
ముఖ్యంగా ఈ నరాల ఇంజురీ టీనేజ్ ఇండివిజువల్స్ లో ఎక్కువగా చూస్తుంటామని, ముఖ్యంగా టూ వీలర్ బైక్ రైడింగ్‌లో ఈ విధమైనటువంటి నర్వింజూరి ఎక్కువగా చూస్తుంటామన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ ఇంజురీ ఎక్కువగా చూస్తుంటామని, ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యుని కలిసే సమయము చాలా జాప్యం అవుతుందని, దానివలన సరియైన సమయంలో సరైన నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఔట్కం రిజల్ట్స్ రావడంలో చాలా తేడా ఉంటుందని, అంటే ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలెనని, ఇలా చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు బ్రేకఅల్ ప్లేసెస్ సర్జన్స్ ని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు, స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చు. చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని తెగిన నరాలని జోడించడం కానీ లేదా తగిన నరాలకి వేరే నరాలను జోడించడం కానీ లేదా కండరాలను జోడించడం వల్ల కానీ లేదా టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి బట్టి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అనే చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందని, ఇలాంటి బ్రేకెల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్‌ని సంప్రదించి తగిన వైద్యం తీసుకోవాలి.

# రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు

### - ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్

**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :**
జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఎచ్ టి టి పి ఎస్/ఐ టి ఐతెలంగాణ.గొ ఇన్ వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులు తమ ఎస్-ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్‌లను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని ఆధార్‌లో పేరు పుట్టిన తేదీ ఎస్-ఎస్‌సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, కోపా, ఏటీసీ ట్రేడ్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, సీఎన్‌సీ మెషీనింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ,ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని,అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని రామగుండం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రోడ్డెక్కిన అధికారులు.. ప్రభుత్వానికి సిగ్గుచేటు ..

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

గోదావరిఖని, జనంసాక్షి :
137 ఏళ్ల సింగరేణి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా సింగరేణి అధికారులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి పోరాటం చేయటం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని ప్రజాపాలనకు సిగ్గుచేటని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తీవ్రంగా విమర్శించారు.చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు టిబిజికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి తో కలిసి గురువారం సాయంత్రం గోదావరిఖని సీఎంఓఏఐ దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడారు.సింగరేణి సంస్థ గడిచిన రెండేళ్లలో సాధించిన లాభాల నుండి యాజమాన్యం దాచిపెట్టిన 6 వేల కోట్ల రూపాయలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. దాచిన డబ్బు నుండి అధికారులకు చెల్లించవలసిన 230 కోట్ల రూపాయల పి ఆర్ పి వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు.
కోల్ ఇండియాలో అమలవుతున్న జీతభత్యాలను తక్షణమే సింగరేణి అధికారులకు కూడా అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి వారి స్వలాభాన్ని చూసుకుంటున్నారు తప్ప ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అధికారుల పట్ల కార్మికుల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ వారు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు ఇస్తున్నామని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి స్పష్టం చేశారు. తక్షణమే అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల అధికారులు చేపట్టే ప్రతి పోరాటానికి బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ముందుండి పాల్గొంటుందని వారు వెల్లడించారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఆర్ జీవన్, అర్జీ టు ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, కేంద్ర నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఐ.సత్యం, బేతి చంద్రయ్య, ఎం రాజేశం, అంజయ్య, రాజు, భాస్కర్, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలల్లో 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### - నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదును తప్పనిసరిగా అమలు చేయాలి

పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జీరో నమోదు, 15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నిబంధనలు పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా “ఆన్ డ్యూటీ” నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు.ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల జూలై 2 (జనం సాక్షి)
ఓబులాపూర్ గ్రామంలో కుసుమ నరసయ్య,నూక పెల్లి గ్రామంలో ఓలాపు నాగరాజు లక్ష్మి మృతుల కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరామర్శించారు.దుబాయిలో రోడ్డు ప్రమాదంలో గాయాలైన ముచ్చంపేటకు చెందిన సయ్యద్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జనగాం శ్రీనివాస్,బద్ధం తిరుపతిరెడ్డి,బడుగు లచ్చయ్య,గుర్రం మల్లేశంగౌడ్, అజార్ రాజేందర్,కొంక నరసయ్య,అరుణ్ శ్రీనాథ్, రమేష్ బీరయ్య,రవితేజ,సంజీవ్,వంశి,శ్రీనివాస్ గౌడ్ రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ పెద్దమ్మతల్లికి ఓడి బియ్యం పోసిన భక్తులు..

**చిగురుమామిడిలో విజయవంతంగా ముగిసిన శ్రీపెద్దమ్మ తల్లి జాతర... ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ముదిరాజులు**

**చిగురుమామిడి జులై 2 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా చివరి ఘట్టమైన పెద్దమ్మతల్లికి ఓడి బియ్యం కార్యక్రమాన్ని మహిళలు అత్యంత మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి పట్నాలు వేసి పెద్దమ్మ తల్లి చరిత్రను భక్తులకు వివరిస్తూ గావుపట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.మైలపట్నం,పోచమ్మ బోనాలు,జలాధివాసం,హోమం కార్యక్రమాలు,ఎల్లమ్మ బోనాలు, దుర్గమ్మ బోనాలు,గంగ బోనం, పండ్ల గంప,ఘటం కుండ, శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, పెద్దమ్మతల్లి బోనాలు, ఓడి బియ్యం కార్యక్రమంతో వారం రోజులపాటు జరిగిన జాతర విజయవంతంగా ముగిసిందని ముదిరాజ్ సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దమ్మ తల్లి విగ్రహ దాత సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ లకు కాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.